ఈనాడు
epaper.eenadu.net

# 8 మెట్రో వసంతాల



## దేశంలో మనమెక్కడ?

| | కి.మీ. | రోజువారీ ప్రయాణికులు (లక్షల్లో) |
|---|---|---|
| దిల్లీ | 394 | 65 |
| బెంగళూరు | 96 | 10 |
| ముంబయి | 81 | 8.5 |
| కోల్‌కతా | 74 | 6 |
| హైదరాబాద్ | 69 | 5 |

ఈనాడు, హైదరాబాద్: ప్రజా రవాణాలో మెట్రోరైలు ఒక జీవరేఖ. ట్రాఫిక్ కష్టాల నుంచి ఉపశమనం లభించేలా చేసిన మెట్రోరైలుకు నేటితో 8 ఏళ్లు పూర్తయ్యాయి. 2017 నవంబరు 28న మియాపూర్‌లో ప్రధాని మోదీ చేతుల మీదుగా మియాపూర్-నాగోల్ వరకు మెట్రోరైలు సేవలు ప్రారంభం అయ్యాయి. ప్రస్తుతం 69 కి.మీ. అందుబాటులో ఉంది.

## నిత్యం 1100 ట్రిప్పులు..

మూడు కారిడార్లలో నిత్యం 57 మెట్రోరైళ్లు, 1100 ట్రిప్పులు తిరుగుతున్నాయి. దాదాపుగా పాతికవేల కిలో మీటర్లు రాకపోకలు సాగిస్తున్నాయి. సగటున ప్రతిరోజు 4.5-5 లక్షల మంది వరకు ప్రయాణిస్తున్నారు. గురువారం నాటికి ఈ ఎనిమిదేళ్లలో 80 కోట్ల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించారు.

● ఇప్పటివరకు ప్రైవేటు యాజమాన్యంలో హైదరాబాద్ మెట్రో నడుస్తోంది. మార్చి నాటికి సర్కారు చేతికి వచ్చేలా కసరత్తు జరుగుతోంది. 9వ వసంతంలో ఈ కీలక మార్పులు మెట్రోలో జరగనున్నాయి.

Date : 28/11/2025 EditionName : GREATER HYDERABAD PageNo :